నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శుక్రవారం | 27 డిసెంబర్ 2024 | www.navatelangana.com

నాణ్యమైన సేవల కోసమే బ్యాంకుల విలీనం



-ఏపీజీవీబీ దౌల్తాబాద్ బ్రాంచ్ మేనేజర్ శ్యామ్ రౌత్

నవతెలంగాణ-దౌల్తాబాద్

ప్రజలకు నాణ్యమైన బ్యాంకు సేవలు అందించడం కోసమే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌ను తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో విలీనం చేయడం జరుగుతుందని దౌల్తాబాద్ ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ శ్యామ్ రౌత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు పరిధిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ బ్యాంక్ అనుసంధాన గ్రామ ప్రజలకి తెలియజేయునది కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు "ఒక రాష్ట్రం ఒక గ్రామీణ బ్యాంకు" ప్రకారం మన బ్యాంకు 2025 జనవరి 01 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతుందన్నారు. కావున ఖాతాదారులకు ఈనెల 28 నుంచి 31 వరకు అన్ని రకాల బ్యాంకు సేవలు, ఇతర బ్యాంకు సంబంధిత ఆన్లైన్ సేవలు నిలిపివేయబడతాయన్నారు. 01 జనవరి 2025 నుంచి బ్యాంకు సేవలు తిరిగి ప్రారంభమవుతాయన్నారు. కాబట్టి ఈ విషయం గమనించి ఖాతాదారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సిబ్బంది గంగుల ప్రీతం, గంగాధర ప్రశాంత్,కందుకూరి భవాని, కనికి రవి ,భూపాల్ పాల్గొన్నారు.

సురభి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కాంప్లెక్స్ ఆవరణంలో సురభి మల్టీస్పెషాలిటీ, మెడికల్ కళాశాల సౌజన్యంతో గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ పీఆర్‌వో పర్శరాములు మాట్లాడుతూ ఉచిత వైద్య శిభిరం నిరుపేదలకు వరమని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు మూడు వందలకు పైగా రోగులు క్యాంపుకు హాజరై రక్త పరీక్షలు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే ఆపరేషన్ అవసరమైనవారికి హాస్పిటల్‌కు రిఫర్ చేయడంతో పాటు ఉచితంగా ఆపరేషన్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెనేజ్‌మెంట్ వెంకటేశ్వరరావు, దేవులపల్లి రాజు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, మాజీ జెడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, బోయిని జయరాజ్, వేల్పుల వెంకటస్వామి, బండెల బాలకిషన్, పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం మార్నింగ్ వాక్

సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పట్టణంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ఉదయం మార్నింగ్ వాక్ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి పట్టణంలో పలు వీధులుగా గుండా పాదయాత్రగా వెళ్తూ ప్రజలతో ముచ్చటించారు. పట్టణంలో ప్రధాన రోడ్డు పనులు నాళ పనులు పరిశీలించారు. హుస్నాబాద్ పట్టణంలో రెనోవేశన్ అవుతున్న బస్ స్టాప్‌ను పరిశీలించారు. బస్ స్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు కొత్త రూట్లలో బస్సులు కల్పించాలని కోరారు. మరిన్ని బస్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

హుస్నాబాద్ సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దేశ్వర స్వామి ఆలయం వద్దకు పాద యాత్రగా రుద్రకవచాన్ని తీసుకు పోయారు. అనంతరం సిద్దేశ్వర ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి రుద్రకవచాన్ని స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ చైర్మెన్ తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ చిత్తారి పద్మ రవీందర్, కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో వాహనాల వేలం

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్ : హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను శుక్రవారం హుస్నాబాద్ ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ పవన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ జిల్లా అధికారి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు వేలం ఉంటుందని ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-కొండపాక : మండలంలోని మర్పడగలో పేకాట ఆడుతున్న నలుగురిని త్రీ టౌన్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు.గ్రామంలోని దుర్గా సాయి తన షాప్‌లో అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుతూ లిక్కర్ అమ్మడంతోపాటు పేకాట ఆడుతుండడంతో నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు వెళ్లగా పేకాట ఆడుతున్నారు. పేకాట ఆడుతున్న సాయి, కిష్టయ్య , మహేష్, కనకయ్య అనే నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2230 లను, 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా బెల్ట్ షాపు నడుగుతున్నందున అందులోని 11.62 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చేనేత ఐక్యవేదిక మండల అధ్యక్షులుగా రవీందర్



నవతెలంగాణ-కొండపాక : తెలంగాణ చేనేత ఐక్యవేదిక పద్మశాలి సంఘం కొండపాక మండల అధ్యక్షుడుగా కొండపాక చెందిన మంతెన రవీంద ర్‌ను నియమిం చారు. శుక్రవారం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ నియామక పత్రాన్ని రవీందర్‌కు అందజేశారు.

ఘనంగా పంచముఖి హనుమాన్ వార్షికోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలో గురువారం పంచముఖ హనుమాన్ 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు పాలాభిషేకం చేశారు. గ్రామ ప్రజలకు భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు గుంటిపల్లి శ్రీనివాస్ , మెతుకు భాస్కర్ రెడ్డి, నాగుల గోపి, బాలకృష్ణ, సదానందం, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

-ద్విచక్ర వాహనదారుడి తలకు తీవ్ర గాయాలు
-పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలింపు



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలీని వెనక నుంచి ఢీ కొట్టిన ద్విచక్ర వాహనదారుడి తలకు తీవ్రగా యాలైన సంఘటన గురువారం సాయంత్రం దౌల్తాబాద్ మండల కేంద్రం శివారులో చోటుచేసుకుంది. దౌల్తాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిమెంట్ ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌లో డీజిల్ అయిపోవడంతో రోడ్డు పక్కన నిలిపారు. జాగ్రత్తగా ద్విచక్ర వాహనాన్ని నడుపుకొంటూ వస్తున్న వ్యక్తి ఆగిఉన్న ట్రాక్టర్ ను వెనకాల నుండి అతివేగంగా వచ్చి ఢీ కొట్టాడు. ద్విచక్ర వాహనదారుడు శేరిపల్లి గ్రామానికి చెందిన బుచ్చోళ్ళ బాలు(38) ఢీ కొట్టడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీరామ్ దీప్ ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని ఆసుపత్రికి తరలించేందుకు 108 వాహనానికి సమాచారం అందించగా అందుబాటులో లేకపోవడంతో పోలీస్ వాహనంలోనే చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

వేదయజ్ఞం పుస్తకంను ఆవిష్కరించిన ఎంపీ

- గజ్వేల్ మండలం పిడిచేడ్‌లో పుస్తకం ఆవిష్కరణ



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్ : సనాతన ధర్మంపై రచించిన వేద యజ్ఞం పుస్తకాలు ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతగానో ఉపయోగపడుతుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. గురువారం గజ్వేల్ మండలం పిడిచేడ్ గ్రామంలో మాజీ డీఎస్పీ నళిని సనాతన ధర్మంపై రచించిన "వేద యజ్ఞం" పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు వేద పాఠశాలలు నిలయంగా నిలుస్తున్నాయన్నారు. గజ్వేల్ మండలం పిడ్ చెడ్ గ్రామంలోని నిగమ నీడమ్ వేద గురుకుల పాఠశాలలో పుస్తకావిష్కరణ చేయడం, వేదగురుకుల పాఠశాల ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ వేద గురుకులాన్ని అందరూ ఉపయోగించుకోవాలని వేదాన్ని చదవాలని ఆయన కోరారు. గజ్వేల్ పరిసర ప్రాంతాల వారికి ఈ నిగమనీడమ్ గురుకుల పాఠశాల ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటరమణ, కుడిక్యాల రాములు, ఎల్కంటి సురేష్, దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్, ఐలయ్య యాదవ్, సంపత్ రెడ్డి, పాల్గొన్నారు.

కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

- 64వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సీపీఐ(ఎం) నాయకులు







నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కేవల్ కిషన్ స్ఫూర్తితో సిద్దిపేట జిల్లాలో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. కేవల్ కిషన్ 64వ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేవల్ కిషన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవల్ కిషన్ తహసీల్దార్ ఉద్యోగం వచ్చిన వదిలిపెట్టి ప్రజాసేవకు అంకితమయ్యారని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో మెదక్ ప్రాంతంలో భూ పోరాట ఉద్యమాలు నిర్వహించారని వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని అన్నారు. చెరువుల నిర్మాణం కోసం, మరమత్తుల కోసం ఉద్యమాలు చేసి సాధించడం జరిగిందని అన్నారు. తనకు సంబంధించిన భూమిని కూడా పేదలకు పంచడం జరిగిందని తెలిపారు. ప్రజా ఉద్యమాలు చేస్తున్న క్రమంలో భూస్వాముల గుండాల చేతిలో చేగుంట మండలం పొలంపల్లి వద్ద హత్యకు గురయ్యాడని అన్నారు. కేవల్ కిషన్ స్ఫూర్తి తీసుకొని నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక మనుధర్మ శాస్త్ర విధానాలపై పోరు సలుపుతామని ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ప్రజలు సహకారం అందించాలని ప్రత్యక్షంగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) నాయకులు బండ్ల స్వామి, మండల కార్యదర్శి రంగారెడ్డి, వెంకట చారి, ఐలయ్య రాణి, రాజు, ప్రవీణ్, రాజులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

పీడిత ప్రజల విముక్తి కోసం తుదిశ్వాస విడిచే వరకు అలుపెరుగని పోరాటం సాగించిన ప్రజల మనిషి కేవల్ కిషన్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యాలయంలో అమరజీవి కేవల్ కిషన్ 64వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిజం అజేయమని కష్టజీవులను ఐక్యం చేసి బలమైన పోరాటాలు నిర్వహించిన గొప్ప త్యాగధనుడు కేవల్ కిషన్ అని కొనియాడారు. ఉన్నతమైన ఉద్యోగాన్ని, జీవితాన్ని సైతం వదులుకొని ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడన్నారు. కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజా సమస్య ల పరిష్కారం కోసం బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు మేలు చేసే విధానాలు కాకుండా ధనవంతుల ప్రయోజనం నెరవేర్చే విధానాలు అనుసరిస్తున్నారని, కులాలు,మతాల పేరుతో ప్రజల మధ్య విభజనలు తీసుకువచ్చి ఐక్యతకు, లౌకిక తత్వానికి విఘాతం కలిగిస్తున్నారని నాడు ప్రజలందరినీ ఐక్యం చేసి కమ్యూనిస్టు ఉద్యమం ద్వారా రజాకార్ల పీడన నుంచి పోరాటం చేసి విముక్తి చేసిందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని అప్పుడు మాత్రమే కేవల్ కిషన్‌కి నిజమైన నివాళులర్పించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చోప్పరి రవికుమార్, జాలిగపు శిరీష, నాయకులు తాడిశెట్టి ఆంజనేయులు, బత్తుల అభిషేక్ భాను, కళావతి, జనార్ధన్, రిషి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతూనే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించిన కామ్రేడ్ కేవల్ కిషన్ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని సీపీఐ(ఎం) దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిజమే మార్గమని దృఢ సంకల్పంతో కష్టజీవులను ఐక్యం చేస్తూ బలమైన పోరాటాలు నిర్వహించిన గొప్ప త్యాగధనుడు కేవల్ కిషన్ అని కొనియాడారు. కామ్రేడ్ కేవల్ కిషన్ 64 వ వర్ధంతి సందర్భంగా గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేవల్ కిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య విభజనలు తీసుకువచ్చి ఐక్యతకు, లౌకికత్వానికి విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమించినపుడే కేవల్ కిషన్‌కి మనమిచ్చే నిజమైన నివాళులని స్పష్టం చేశారు. సీపీఐ(ఎం) దుబ్బాక మున్సిపల్ కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, నాయకులు సాజిద్, మెరుగు రాజు, మల్లేశం, తదితరులున్నారు.

అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-పటాన్‌చెరు

భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు డిమాండ్ చేశారు. పటాన్‌చెరు పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో గురువారం జరిగిన పార్టీ సభ్యుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను పార్లమెంటులో అవమానిస్తూ మాట్లాడిన అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలకు అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. మరోపక్క అమిత్ షా మాటలను ప్రధానమంత్రి మోడీ సమర్థించడం శోచనీయమన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను మొదటి నుంచి తీవ్రంగా వ్యతిరేకించే వాళ్ళని, ఆ మహనీయుడిని బీజేపీ ఏనాడు గౌరవించలేదని దుయ్యబట్టారు. దళితులు, గిరిజనుల సమస్యలు ఏ రోజు కూడా వారికి పట్టలేదని విమర్శించారు. మహిళల మీద దేశంలో విపరీతంగా హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, దళితులు, గిరిజనులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమిత్ షా రాజీనామా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య, జిల్లా నాయకులు పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సురేష్, శ్యాంసుందర్, ఎంజీబీఎస్ ప్రసాద్, వీరస్వామి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ప్రారంభించాలి

- సబ్ స్టేషన్ ముందు ధర్నా



నవతెలంగాణ-కొమురవెల్లి : అయినాపూర్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ పనులను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు తేలు ఇస్తారు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి ఏఈకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నది బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మేమంటే మేమేనని డబ్బాలు కొట్టుకుంటున్నాయి కానీ పనులు ప్రారంభించడం లేదని మండిపడ్డారు. మండలంలో నే అయినా పూర్ మేజర్ గ్రామపంచాయతీగా ఉందని లో వోల్టేజ్ సమస్యతో గ్రామంతో పాటు పరిసర గ్రామాలు ఇబ్బందులు పడుతున్న సమస్య పరిష్కారం కోసం ఎవరు పట్టించుకోవడంలేదని వాపోయారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృషితోనే సబ్ స్టేషన్ పనులు సాగుతున్నాయని ఆ పార్టీ నాయకులు చెప్పుకొంటున్నారని, అధికార కాంగ్రెస్‌తోనే విద్యుత్ సబ్ స్టేషన్ సాధ్యమైందని ఈ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారు గాని ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ కరెంట్ సమస్యను ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పనిని ఎవరు సాధించిన స్థానిక రైతాంగ సమస్య పరిష్కారమే లక్ష్యంగా ఇరు పార్టీలు పనిచేయాలని సూచించారు. సబ్ స్టేషన్ పనులు ప్రారంభించాలని లేనిపక్షంలో గ్రామ రైతులు ప్రజలను ఏకం చేసి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పలు గ్రామల కార్యదర్శులు సున్నం యాదగిరి, కానుగుల రాజు, క్రరోళ్ల ఎల్లయ్య, నాయకులు ఎండి గోరెమియా, పాశం చంద్రయ్య ,చీకోటి చంద్రయ్య, మొగుళ్ళ అంజయ్య ,తేలు రాజు తదితరులు పాల్గొన్నారు

గురుకులాల్లో కొత్త మెనూ అమలుకు నోచుకోలేదు

- పై నుంచి ఆదేశాలు ఉన్నాయని బుకాయింపు
- సాణ్యతలేని ఆహారం వడ్డిస్తున్నారని విద్యార్థుల తల్లి దండ్రుల అగ్రహం





నవతెలంగాణ-దౌల్తాబాద్

గురుకుల పాఠశాలల్లో కామన్ మెనూ అమలు కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. కానీ దాని అమలు ఏం జరుగుతుంది అనేది మాత్రం బయటకు తెలియనివ్వడం ఇవ్వడం లేదు. పాఠశాల పరిశీలనకు వెళ్లిన మీడియా ప్రతినిధులను అనుమతి లేదని గేటు వద్ద ఆపివేసిన గురుకుల పాఠశాల యాజమాన్యం కొరియర్స్ బాయ్స్‌ను మాత్రం యాదేచ్ఛగా పాఠశాలలోకి అనుమతించడం గమనార్హం. ఈ ఘటన మండలంలోని లింగరాజు పల్లి మహాత్మా జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలో చోటు చేసుకుంది. ప్రభుత్వం నూతన మెనూ ప్రారంభించిన తర్వాత దాని అమలు ఎలా ఉందో తెలుసుకోవాలని నాలుగు రోజుల క్రితం ప్రముఖ దినపత్రికల్లో పనిచేసే కొంతమంది విలేకరులు పాఠశాల సందర్శనకు వెళ్లారు. పై అధికారుల ఆదేశాలు ఉన్నాయని వారిని గేటుబయట నిలిపివేసిన పాఠశాల ప్రిన్సిపాల్, అదే సమయంలో ప్రైవేట్ కొరియర్ బాయ్ అక్కడికి రాగా ఎలాంటి అనుమతి లేకుండానే లోపలికి అనుమతించడం గమనార్హం. ఇదే విషయాన్ని ప్రిన్సిపల్ వివరణ కోరగా జిల్లా స్థాయి అధికారులతో అనుమతి తీసుకొని మాత్రమే లోపలికి రావలసి ఉంటుందని సమాధానం చెప్పారు. అయితే సుమారు 40శాతం చార్జీలు పెంచిన ఇప్పటికీ పాత మెనునే వడ్డిస్తున్నారని, అప్పటికి ఇప్పటికీ తేడా లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించడం గమనార్హం. విషయాలు బట్టబయలవుతాయని భయంతోనే మీడియా ప్రతినిధులను అనుమతించిన లేదని విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

యువత కమ్యూనిస్టు యోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

భారత దేశంలో దున్నే వానికే భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటం నడిపి లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని, ప్రజల కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన కమ్యూనిస్టు యోధులను యువత స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టు పార్టీలోకి రావాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావచనం సందర్భంగా గురువారం హుస్నాబాద్ మండలం పొట్లపెల్లి ,పందిల్ల, మహ్మదపుర్, నాగారం, గాంధీనగర్,గ్రామాల్లో పర్యటించి, హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, పిట్టల బాలయ్య, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ ,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, జిల్లా నాయకురాలు జంగ విజయ, సీపీఐ మండల నాయకులు మౌటం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టు పట్ల ఖండన



నవతెలంగాణ-సిద్దిపేట : అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులను, ప్రజలను భయపెడుతూ తెలంగాణను ఏలాలని సీఎం రేవంత్ రెడ్డి చూస్తున్నాడని బీఆర్ఎస్ చిన్నకోడూరు మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు. గురువారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తూ బయపెట్టాలని చూస్తే బయపడేవాళ్ళు ఎవరు లేరని అన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రతిపక్షాలు, ప్రజలు అడగకుండా ఉండడానికే ఒకపక్క బీఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేస్తూ, మరోపక్క హైడ్రా కూల్చివేతలతో భయపెడుతున్నారని అన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాసుని తక్షణమే విడుదల చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనాతి కాలంలో నీ పదవి ఊడడం ఖాయమని, అందుకు మీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్ధంగా ఉన్నారన్నారు. నాయకులు ములకల కనకరాజు, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, ఇట్టబోయిన శ్రీనివాస్, మహేష్, లింగం పాల్గొన్నారు.

నవతెలంగాణ -నంగునూరు : ఉద్యమ నాయకుడు, మాజీ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్వీ నాయకులు సుందు పర్శరాములు తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఉదయాన్నే అరెస్టు చేయడాన్ని జిల్లా విద్యార్థి విభాగం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. ఆయనకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇంట్లోకి పోలీసులు ప్రవేశించి అరెస్టు చేయడం చాలా బాధకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు, నిర్బంధాలు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు.





నవతెలంగాణ-మర్కుక్ : మాజీ మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు అప్రజాస్వామిక మని మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ , బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనక య్యలు ఆరోపించారు. గురువారం వారు మర్కుక్ లో మాట్లాడుతూ రాష్ట్రాన్ని నిర్బంధపు దమన కాండతో, ధృతరాష్ట్ర దుర్యోధన పాలనగా రేవంత్ రెడ్డి మార్చాడని, దుర్మార్గపు పాలన నసాగిస్తున్నాడని, ప్రజల శ్రేయస్సును గాలికి వదిలి కేవలం ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నాయకులపైన కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ముసుగులో ఉన్న తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని గ్రహించ లేకపోయామని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారన్నారు. హరీశ్ రావును రెండు రోజుల నుంచి అక్రమంగా నిర్బంధిస్తున్నారని, అక్రమ అరెస్ట్, నేడు హౌస్ అరెస్ట్ చేస్తూ గొంతు నొక్కలని చూస్తున్నాడని ఇది సరైనది కాదని , రేవంత్ రెడ్డి పంత మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.



నవతెలంగాణ-ములుగు : తెలంగాణ ఉద్యమ కారుడు, ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ చేయడం కేవలం కక్ష పూరిత రాజకీయమేనని గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి కొమ్ము నవీన్ కుమార్ తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఆయన మాట్లాడుతూ నిత్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు వ్యతిరేకంగా రాష్ట్ర బాధ్యతగల ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్ గా పనిచేసి అప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని విషయాల్లో పోరాటం చేస్తూ ప్రజలతో పాటు దళిత గిరిజన సోదరులకు అండగా ఉంటున్నందుకు అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలనీ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ-గజ్వేల్ : బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎటువంటి నోటీసుల జారీ చేయకుండా ఇంట్లోకి చొరబడి బలవంతంగా శ్రీనివాస్‌ను అరెస్టు చేసిన విషయం తెలుసుకున్న ఆయన, ఎంపీటీసీల ఫోరమ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, కొండపాక్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌ల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు చంద్ర మోహన్ రెడ్డి లతో కలిసి అరెస్టును ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో ఉంటూ దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్న ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అధినేత ఏ పిలుపు ఇచ్చిన అటు ఉద్యమంలో అటు గత కేసీఆర్ ప్రభుత్వంలో నేడు ప్రతిపక్షములో నిరంతరం ప్రజా ప్రయోజనాల కోసం పని చేసే వ్యక్తి ఎర్రోళ్ల అని అన్నారు. రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయమని అడుగుతున్న ప్రతి ఒక్కరిపై ఏదో విదంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అని అనడానికి సాక్ష్యం ఈ అక్రమ అరెస్టు లేనని తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి, నాయకులు ఉమర్, భైరం శివకుమార్, మోహన్ రెడ్డి, తదితరులున్నారు.



కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

బతికినంత వరకు ప్రజల కోసం పాటుపడ్డారు
తొలితరం కమ్యూనిస్టు యోధులు
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తొలి తరం కమ్యూనిస్టు యోధులు కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. గురువారం పటాన్‌చెరులో కేవల్ కిషన్ 64వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ల అర్పించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నేతగా జీవితాంతం ప్రజల పక్షాన పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. మెదక్ జిల్లాలోని చిన్న శంకరంపేట మండలం తుకల మందాపూర్‌లో 1920 మే 10న జన్మించిన కేవల్ కిషన్ ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. భూస్వాములకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాడి కేవల్ కిషన్‌ను ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు గుండెల్లో పెట్టుకుని గౌరవిస్తున్నారన్నారు. అట్టడుగు వర్గ ప్రజల కోసం ఎంతో అంకిత బావంతో పని చేసిన కేవల్ కిషన్ స్ఫూర్తితో రాబోయే కాలంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం మరిన్ని ఉద్యమాలు నిర్వహించేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. సంగారెడ్డిలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర నాల్గో మహాసభల్లో రాష్ట్ర ప్రజల సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్‌రావు, వాజీద్ అలీ, పాండురంగారెడ్డి, శ్రీనివాస్, సురేష్, శ్యాంసుందర్, ఎంజీబీఎస్ ప్రసాద్, వీరస్వామి, విష్ణు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
శుక్రవారం | 27 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో అడిషనల్ డైరెక్టర్ తనిఖీలు

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని ఆయుష్మాన్ భారత్ ఆయుర్వేద కేంద్రాన్ని అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ వసంతరావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ద్వారా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ మందులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సబిత గారు, ఫార్మసిస్ట్ నర్సయ్య, ఎస్ ఎస్ ఓ అజీమ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



ముత్తంగి క్రీడా ప్రాంగణం అభివృద్ధికి చర్యలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ముత్తంగి గ్రామంలో గల క్రీడా ప్రాంగణం అభివృద్ధికి నిధులు కేటాయించబోతున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి క్రీడా ప్రాంగణాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా విస్తరిస్తున్న ముత్తంగి గ్రామ పరిధిలో క్రీడా ప్రాంగణం ఎంతో ప్రాధాన్యతమైనదిగా పేర్కొన్నారు. పచ్చదనంతో పాటు వివిధ రకాల క్రీడా కోర్టులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, గడీల శ్రీకాంత్ గౌడ్, సిల్వరి శ్రీనివాస్, మేరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వెచ్చదనానికి ఉన్నిదుస్తువులు

- రోజురోజుకూ పెరుగుతున్న చలి..
- స్వెటర్లు, మఫ్లర్లకు పెరిగిన గిరాకి
- రాజస్థాన్, మధ్యప్రదేశ్ నుంచి వచ్చి వ్యాపారాలు



ఉమ్మడి మెదక్ జిల్లాలో చలి పంజా విసురుతోంది. 20 రోజుల క్రితం అత్యల్పంగా ఉష్ణోగ్రతలు నమోదవడంతో ప్రజలు చలికి గజగజ వణికిపోయారు. అయితే తుఫాన్ రావడం, వర్షాలు పడుతుండడంతో మధ్య మధ్యలో చలి తగ్గుతున్నా.. మళ్లీ రోజురోజుకూ క్రమంగా చలి తీవ్రత పెరుగుతున్నది. దాంతో ప్రజలు చలి నుంచి రక్షణ కోసం ఉన్ని దుస్తుల వైపు పరుగులు తీస్తున్నారు. స్వెటర్‌లు, మఫ్లర్‌లు లాంటివి కొనుగోలు చేసి.. కాస్త ఉపశమనం పొందుతున్నారు.

నవతెలంగాణ-జోగిపేట

ప్రతీయేడు రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వ్యాపారులుజోగిపేట నియోజకవర్గ కేంద్రానికి వచ్చి స్వెటర్‌లు, మఫ్లర్‌లు విక్రయిస్తుంటారు. ఈసారి కూడా పెద్ద ఎత్తున దుకాణాలు ఏర్పాటు చేశారు. కాగా ఏదో పని మీద బయటికి వచ్చిన ప్రజలు.. రోడ్డు పక్కనే ఉన్న ఆ షాపుల్లో స్వెటర్లు కొనుగోలు చేస్తుంటారు. అయితే చలితో పాటు వర్షానికి కూడా తట్టుకునేలా టూ ఇన్ వన్ వంటి రకాలు, చిన్నారులు యువత, మహిళలను ఆకట్టుకునేలా అనేక రంగుల ఉన్ని దుస్తులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. నాణ్యత, సైజ్‌ను బట్టి ధరలకు విక్రయిస్తున్నారు. రంగు రంగుల ఉలాన్ స్వెటర్లు విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. నేపాల్, పంజాబ్, టిబెట్ తదితర ప్రాంతాల నుంచి తెప్పించిన ఈ స్వెటర్లకు డిమాండ్ బాగా ఉంది. నేడు ఉన్ని వస్త్రాలు కూడా వివిధ రకాల్లో ఆకర్షణీ యమైన డిజైన్లలో లభిస్తున్నాయి. రూ.200 నుంచి రూ.2వేల రూపాయల వరకు విక్రయిస్తున్నారు. నాణ్యత, సైజ్‌లను బట్టి విక్రయిస్తున్నారు. స్వెటర్లు, జర్కిన్లు, శాలు వాలు, మంకీ టోపీలు ఇలా అనేక రకాలైన ఉన్ని దుస్తులు అందుబాటులో ఉన్నాయి. చిన్నారులను ఆకర్షించేలా పలు చోటాభీమ్, లిటిల్ సింగం, తదితర రకాల జంతువుల బొమ్మలతో కూడిన స్వెటర్లు లభిస్తున్నాయి.

ధరలు ఇలా..

స్వెటర్లు :	రూ.600 నుంచి 1500
రెయిన్ కోట్లు :	రూ.1000 నుంచి 1500
శాలువాలు :	రూ.400 నుంచి 600
మంకీ క్యాప్‌లు :	రూ.80 నుంచి 150
మఫ్లర్ :	రూ.50 నుంచి 200
బెడ్‌షీట్లు (రగ్గులు) :	సింగల్ రూ.600
గ్లౌజులు :	రూ.100 నుంచి 200



వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-మనూర్

మండలంలోని బాధలగావ్ గ్రామానికి చెందిన జి.రాంగొండ కుమారుడి వివాహ వేడుక గురువారం జరిగింది. ఈ వేడుకలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని.. నూతన వధు వరులను ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అయన వెంట మాజీ సర్పంచులు గుండెరావు, బ్రహ్మానందరెడ్డి, వినోద్ కుమార్, నాయకులు బి.దత్తు, విష్ణు వర్ధన్ రెడ్డి, నశిరోద్దీన్ పటేల్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



నూతన వస్త్రాధారణ వేడుకలో పీసీసీ సభ్యులు

నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్దకు చెందిన సంజీవ్ పాటిల్ సోదరుడి కుమార్తె నూతన వస్త్రాధారణ వేడుక గురువారం జరిగింది. ఈ వేడుకలో పీసీసీ సభ్యులు కె.శ్రీనివాస్ పాల్గొని.. చిన్నారిని ఆశీర్వదించారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మాణిక్ రావు పాటిల్, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీకాంత్, సంజీవ్ పాటిల్, సురేష్ సెట్ తదితరులు ఉన్నారు.

నేడు కాజిపల్లిలో అధికారుల పర్యటన

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన కాజీపల్లిలో నేడు(శుక్రవారం) నీటిపారుదల విభాగం, కాలుష్య నియంత్రణ మండలి విభాగం, మండల రెవెన్యూ అధికారులు ప్రత్యేకంగా పర్యటించనున్నట్టు కాజిపల్లి ఆర్కే ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ దండే రమాకాంత్ తెలిపారు. రైతన్న జీవనోపాధిని ప్రభావితం చేస్తున్న గండి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి తగ్గింపు అలాగే గండిచెరువు, ధర్మి చెరువుల్లో మురుగునీరు, కలుషిత నీరు సమస్యలు, ప్రజారోగ్యానికి కలుగుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై జిల్లా అధికార యంత్రాంగానికి విన్నవించిన నేపథ్యంలో నేడు అధికారుల పర్యటన జరుగుతుందన్నారు. సమస్య తీవ్రతను పరిస్థితిని పర్యావరణ స్థితిగతులను ప్రజానీకం స్థానికులు అధికారులకు వివరించాలని కాజిపల్లి అభివృద్ధికి సమిష్టిగా ముందుకు సాగాలని ఆర్కే ఫౌండేషన్ చైర్మెన్ అడ్వకేట్ దండే రమాకాంత్ విజ్ఞప్తి చేశారు.



లింగంపల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన టీఆర్ఈఐ సెక్రెటరీ

నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని లింగంపల్లి గురుకుల పాఠశాలను టీఆర్ఈఐ సొసైటీ సెక్రటరీ రమణకుమార్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తరగతి గదులను పరిశీలించి.. విద్యార్థుల నైపుణ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధి, పరిరక్షణ, పరిశుభ్రత పై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచనలను ఇచ్చారు. విద్యార్థులతో భోజనానంతరం సంతృప్తిని వ్యక్తం వ్యక్తం చేశారు.



జంగంపేటలో రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని జంగంపేట గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా పలువురు నాయకులు, గ్రామస్తులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక పూజా కారక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, గుమ్మడిదల సిజీఆర్ ట్రస్ట్ చైర్మెన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ భోజిరెడ్డి,దేవేందర్ రెడ్డి, బండి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, శంకర్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మత గ్రంథాల్లోని వివక్షా పత్రాలు దహనం

నవతెలంగాణ-చౌటకూర్

అన్ని మత గ్రంథాల్లో గల కుల, లింగ వివక్ష, అసమానతల్ని, వివక్షలను బలపరిచే అంశాలున్న పత్రాలను గురువారం రోజున మండలంలోని గంగోజీపేట్ గ్రామంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో పలువురు నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య మాట్లాడుతూ.. అన్ని మతాల్లోను మానవాళి అంతటికీ పనికి వచ్చే మంచి విషయాలు స్వీకరించే అంశాలు విలువలు ఉన్నాయన్నారు. అలాగే కుల, లింగ వివక్ష, అసమానతల్ని, వివక్షలను బలపరిచే అంశాలు కూడా ఉన్నా యన్నారు. అలాంటి అంశాలు ఉన్న పత్రాలను దహనం చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జై భారత్ నాయకులు కాశపాక శ్రావణ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నిరుడి సునీల్, కాశపాక ప్రభు, లక్ష్మణ్, ప్రశాంత్, తలారి జయరాజ్, పవన్, సుధాకర్, యేసన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో పరిశ్రమల సహకారం అభినందనీయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రుద్రారంలో కోటి 68 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు



గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమలు భాగస్వాములు కావడం అభినందనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని రుద్రారం గ్రామ పరిధిలో తోషిబా పరిశ్రమ సహకారంతో కోటి 8 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పల్లె దవఖాన భవనం, మూడు ఆరో ప్లాంట్లను ఆయన ప్రారంభించారు. అనంతరం 60 లక్షల రూపాయల గ్రామపంచా యతీ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి పల్లె దవాఖానాలో వైద్యుడితో పాటు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. రుద్రారం గ్రామాభివృద్ధికి తోషిబా సంస్థ సహకారం అందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ గ్రామాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ పాండు, మండల పంచాయతీ అధికారి హరి శంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు హరిప్రసాద్ రెడ్డి, రాజు, వెంకన్న, తోషిబా సంస్థ ప్రతినిధి రామకృష్ణ పాల్గొన్నారు.


కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి జయరాజు
- పార్టీ ఆధ్వర్యంలో కేవల్ కిషన్ వర్ధంతి..

నవతెలంగాణ-సంగారెడ్డి



కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని.. జీవితాంతం ప్రజల సంక్షేమం కోసం పని చేసిన గొప్ప వ్యక్తి కేవల్ కిషన్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. గురువారం కేవల్ కిషన్ వర్ధంతి సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేవల్ కిషన్ భవన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మట్లాడుతూ.. తొలితరం కమ్యూనిస్టు యోధుడు, పేదల పక్షపాతి, నిస్వార్థపరుడు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజా సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహించిన మహోన్నత వ్యక్తి కేవల్ కిషన్ అని అన్నారు. మెదక్ ప్రాంతంలో చిన్న శంకరంపేట మండలం తురకల మాందాపూర్ గ్రామంలో 1920 మే 10 న జన్మించి పేద ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట నిర్వహించాడన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పేదలకు భూములు పంచాలని మొట్టమొదట పోరాటం నిర్వహించిన మహనీయుడని కొనియాడారు. మెదక్ ప్రాంతంలో అనేక గ్రామాల్లో పేదలకు భూములు పంచిన నాయకుడని, తనకు వచ్చిన సొంత ఆస్తిలో నుంచి 200 ఎకరాల భూమిని పేదలకు పంచారన్నారు. గ్రామాలలో అంటరానితనం, కులవివక్ష వ్యతిరేక పోరాటాలు నిర్వహించారు. 1960 డిసెంబర్ 26 ఆయన చనిపోయాడని, బ్రతికినంత కాలం పేద ప్రజల కోసమే పనిచేసి, తహసీల్దార్ ఉద్యోగం వచ్చినా.. దాన్ని వదిలి జీవితాంతం ప్రజల సంక్షేమం కోసమే పని చేసిన గొప్ప మహానుభావుడు అన్నారు. కేవల్ కిషన్‌ను స్ఫూర్తి తీసుకొని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాబోయే కాలంలో ప్రజా పోరాటాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం, సాయిలు, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు అశోక్, రామచంద్ర మూర్తి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కంది : మండల కేంద్రంలో కామ్రేడ్ కేవల్ కిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ.. కేవల్ కిషన్ తన జీవితాంతం పేద ప్రజల కోసం ఉద్యమించాడని కొనియాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడడమే ఆయనకిచ్చే ఘన నివాళి అన్నారు. తహసీల్దార్‌గా ఉన్నప్పుడు పేద ప్రజల కోసం భూములు, ఇండ్ల స్థలాలు ఇవ్వడంతో నాటి ప్రభుత్వాలు ఆయనపై ఒత్తిడి తేవడంతో.. ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజల పక్షాన పోరాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. ప్రజా సమస్యలపై ఆయన స్ఫూర్తితో రాబోయే రోజుల్లో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిహెచ్. నరసింహులు, యం. ఆనంద్, జి.మమత, షబానా, నసీమా, సునంద, మంజుల, సమీనా తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో మనుస్మృతి పత్రాల దహనం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఐబి నుంచి కొత్తబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి.. మనుస్మృతిని దహనం చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ సమితి చైర్మెన్ బీరయ్య యాదవ్, కన్వీనర్ బి.నాగయ్య, పల్లె సంజీవయ్య, రాజ్యాంగ పరిరక్షణ సమితి కో-కన్వీనర్లు జైపాల్ నాయక్, పంబల దుర్గాప్రసాద్, మహమూద్, ప్రకాష్ రాథోడ్‌లు మాట్లాడుతూ.. కులవృత్తులను ప్రోత్సహిస్తూ, బానిసత్వానికి గురిచేసిన మనుస్మృతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న దహనం చేశారన్నారు. అగ్రవర్ణాలదే ఆధిపత్యం, భూస్వాములే అధికారాన్ని చెలాయించే విధంగా మనుస్మృతి విధానం ఉన్నదని.. అది సమసమాజానికి విరుద్ధం, అన్ని వర్గాల హక్కులను కాలరాసింది కాబట్టి అంబేద్కర్ దహనం చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజలకు తెలిపే విధంగా, అవగాహన కల్పించే కార్యక్రమంలో, రాజ్యాంగ ఫలాలను ప్రజలకు అందే విధంగా, ప్రజాసామాన్ని పరిరక్షించడం కోసం పనిచేస్తున్నా మన్నారు. అందులో భాగంగానే మనుస్మృతిని దహనం చేసినట్టు చెప్పారు. అమిత్ షా పార్లమెంటులో మనుస్మృతి ఆధారంగానే అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశాడని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా దేశ ప్రజలు పరిగణిస్తున్నారన్నారు. కావున ఇలాంటి మనువాదులను ప్రజాసా్వమ్యంలో భాగస్వాములు కాకుండా బహుజనులు అధికారాన్ని చేపట్టే విధంగా పోరాటాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బి.దర్శన్, లక్ష్మయ్య, సాగర్, మాజీ సర్పంచ్, సురేష్ నాయక్, ఉదయ్, సంఘమేష్, చంద్రయ్య, యాద గిరి, మోహన్, సురేష్, రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



చోరికి గురైన రూ.10లక్షలు రికవరీ

- బాధితుడికి అప్పగింత
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ

నవతెలంగాణ-కొండాపూర్, మునిపల్లి

హోటల్ బయట నిలిపిన కారులోంచి దుండగులు ఎత్తుకెళ్లిన రూ.10లక్షలను పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకు న్నారు. సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితుల ను అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ సత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన వాజిద్ తన స్నేహితులతో కలిసి బసవకళ్యాణ్ నిమిత్తం కారులో బయలుదేరాడు. ఈ క్రమంలో మునిపల్లి మండలంలోని తాజ్ రెస్టారెంట్ అండ్ హోటల్ వద్ద భోజనం చేయడానికి కారును బయట నిలిపి లోపలికి వెళ్లారు. భోజనం చేసి వచ్చే సరికి గుర్తు తెలియని వ్యక్తులు కారులో ఉన్న పది లక్షలు దొంగిలించారు. దాంతో నెల16న అబ్దుల్ వాజిద్ తన స్నేహితులతో కలిసి బుదేరా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసును కొండాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.వెంకటేష్, మునిపల్లి ఎస్సై రాజేష్‌నాయక్ ఛాలెంజ్‌గా తీసుకున్నారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు తనిఖీ చేసి.. హైదరాబాదులోని పాత బస్తీకి చెందిన మహమ్మద్ అలీ, ఖురేషి, అబ్దుల్ వాహిద్, మహమ్మద్ రహీం అలియాస్ ఖాన్, ఆదిల్‌లు నిందితులుగా గుర్తిం చారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి రూ.10లక్షలను రికవరీ చేసి.. బాధితుడికి అప్పగించారు. అయితే వాజిద్ స్నేహితుడే పథకం ప్రకారం.. నిందితులతో డూప్లికేట్ కారు తాళం చేయించి డబ్బును కాజేసినట్టు డీఎస్పీ తెలిపారు. దాంతో నిందితులందరినీ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన కొండాపూర్ సీఐ డి.వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, పాండు, సునీల్‌లను డీఎస్పీ అభినందించారు.



ప్రజారోగ్యం, పరిశోధనా రంగాల్లో అపార అవకాశాలు

- గీతం ముఖాముఖిలో ఎమోరీ విశ్వవిద్యాలయ డైరెక్టర్ డాక్టర్ నిఖిల్ సింగ్లా

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రజారోగ్యం, పరిశోధనా రంగాల్లో ఫార్మసీ విద్యార్థులకు విశ్వవ్యాప్తంగా అపార అవకాశాలు ఉన్నాయని అమెరికాలోని ఎమోరీ విశ్వవిద్యాలయ భారతీయ పరిశోధనా, విద్యా ఆవిష్కరణల డైరెక్టర్ డాక్టర్ నిఖిల్ సింగ్లా అన్నారు. ఆయన నేతృత్వంలోని ప్రతినిధి బృందం గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ హైదరాబాద్‌ను గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో డాక్టర్ నిఖిల్ పలు అంతర్దృష్టులను పంచుకున్నారు. విద్యార్థుల పరిధిని విస్తృతం చేసేందుకు, వారి విద్యా, వృత్తిపరమైన విషయాలలో అంతర్జాతీయ అవకాశాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.ఎమోరీ విశ్వవిద్యాల యంతో సహకారం కోసం ప్రయత్నిస్తున్నామని, రెండు సంస్థల్లో విద్యానుభవాలను పెంపొందించే, ఆవిష్కరణలను ప్రోత్సహించే ఉమ్మడి పరిశోధనా కార్యక్రమాలు చేపట్టే వీలుందని ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్ పేర్కొన్నారు. 'మా అంతర్జాతీయ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో ఈ పరస్పర చర్య ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది' అని డాక్టర్ దాస్ అన్నారు. ఎమోరీ విశ్వవిద్యాలయం అడ్మిషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఐవోన్ ఫోసీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివకుమార్, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ పవన్ కుమార్ దీనిని సమన్వయం చేశారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోరా?

- పొంగి పొర్లుతున్న మురిగి కాల్వలు
- ఇప్పటికే ఓ కార్మికుడు మృతి
- చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం
- కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆగ్రహం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



మురుగు కాల్వలు పొంగిపొర్లుతున్నాయని ఫిర్యాదు చేసి ఇరవై రోజులు గడుస్తున్నా కమిషనర్ పట్టించుకోవడం లేదని బీజేపీ బొల్లారం పట్టణాధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆరోపించారు. తాను స్వయంగా ఆ మురుగు కాల్వ గురించి వీడియోలు తీసి ఫిర్యాదు చేసినా.. కమిషనర్ పట్టించుకోకపోవట్లేదని మండిపడ్డారు. ఇప్పటికే అదే మురుగు కాల్వలో పడి ఓ పారిశుధ్య కార్మికుడు మృతి చెందినట్టు గుర్తు చేశారు. ఆ మురుగు కాల్వ మీదుగా ఎంతో మంది చిన్నారులు, మహిళలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని, అదేవిధంగా ఎన్నో వాహనాలు ప్రయాణాలు సాగిస్తున్నాయన్నారు. దాంతోపాటు ఆ మురుగు కాల్వను ఆనుకుని ఎన్నో నివాసాలు ఉన్నాయని ఎదైనా ప్రమాదం జరిగితే భాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి.. సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- త్యాగాలు, పోరాటాల చరిత్ర ఎర్రజెండాది
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి.మహబూబ్ ఖాన్

నవతెలంగాణ-సంగారెడ్డి





భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జిల్లా, సంగారెడ్డి పట్టణ కార్యాలయం, మార్క్స్‌నగర్, మగ్దుంనగర్, భగత్‌సింగ్‌నగర్ వద్ద సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి మహబూబ్ ఖాన్ గురువారం జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ 100 ఏండ్ల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 30న నల్లగొండ జిల్లాలో జరిగే పార్టీ ఆవిర్భావ ప్రారంభోత్సవ బహిరంగ సభ, ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. త్యాగాల, పోరాటాల చరిత్ర కలిగిన సీపీఐ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడతామన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం సీపీఐ జెండా మాత్రమేనన్నారు. అట్లాంటి ఎర్రజెండా వందేండ్లు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు. అనేక త్యాగధనులతో నిండిన వారసత్వాన్ని, పోరాటాన్ని పునికిపుచ్చుకొని ముందుకు నడవాలని.. ఓట్లు, సీట్లు ఎత్తులచిత్తుల ప్రలోభాలకు లొంగకుండా, రాగదేశాలకు అతీతంగా, కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా పోరాడేది.. పోరాడుతున్నది కేవలం సీపీఐ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, బాబా, శోభ గౌడ్, అత్తర్, బి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కను తప్పించబోయి అదుపుతప్పి మంజ్యా మృతి



నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ మండలంలోని 44వ జాతీయ రహదారి స్టేషన్ మాసాయిపేట పరిధిలోగల కాఫీ డే పరిసర ప్రాంతంలో ఉన్న యూటర్న్ వద్ద మాలోత్ మంజ్యా కుక్కను తప్పించబోయి అదుపుతప్పి తీవ్రంగా గాయపడి మృతి చెందినట్లు ఎస్సై శివానందం తెలిపారు. మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లి నడిమి తండా గ్రామపంచాయతీకి చెందిన మాలోత్ మంజ్యా తన సొంత వ్యక్తిగత పనుల నిమిత్తం మాసాయిపేట మీద నుంచి తూప్రాన్ పట్టణానికి బయలు దేరాడని తెలిపారు. అనంతరం మార్గ మధ్యలో స్టేషన్ మాసాయిపేట వద్ద మధ్యాహ్నం వాహనంపై మాసాయిపేట నుంచి తూప్రాన్ వైపుగా వస్తున్నప్పుడు మార్గమధ్యలో కాఫీ డే దాటిన తర్వాత యూటర్న్ సమీపానికి వచ్చాడు. 44వ జాతీయ రహదారిపై అకస్మాత్తుగా కుక్క అడ్డు రాగా దానిని తప్పించబోయే ప్రయత్నంలో అదుపుతప్పి రోడ్డుపై పడిపోయి రక్తస్రావంతో తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం అంబులెన్స్‌లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటన వివరాలు తెలుసుకున్న కుమారుడు మాలోత్ పర్ష, కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి వెళ్లి చూడగా తల, మొహానికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు.

ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు ఎఎస్సైలుగా పదోన్నతి

నవతెలంగాణ-మెదక్ /తూప్రాన్



ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు ఎఎస్సైలుగా పదోన్నతి కల్పించినట్లు జిల్లా ఎస్పీ ఉద యికుమార్ రెడ్డి తెలిపారు. గత కొంత కాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూసిన వారికి పదోన్నతులు కల్పించామని తెలిపారు. పోలీసులు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వారికి శు భాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన ఎండి ఉమర్ , జానీ బాషా, రాచప్పలకు పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌లుగా విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన ఎండి.ఉమర్, షేక్ జానీ భాషలను డిఎస్పి వెంకటరెడ్డి, సీఐ రంగకృష్ణ, ఎస్ఐ జి.శివానందంలు అభినందించారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా కేవల్ కిషన్ వర్ధంతి









నవతెలంగాణ-మెదక్

సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కేవల్ కిషన్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ రామాలయం విగ్రహం వద్ద మెదక్‌లోని కేవల్ కిషన్ భవన్‌లో కేవల్ కిషన్ 64వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పేద పిల్లలతో కలిసి కేవల్ కిషన్ చిత్రపటానికి, పొలంపల్లిలోని ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పేదల కోసం పోరాడిన వ్యక్తి అని ఆయన ఆశయాలను పార్టీ కొనసాగిస్తుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములకు వ్యతిరేకంగా ఆయన మెదక్ జిల్లాలో పోరాడారన్నారు. భూస్వాముల నుంచి భూములు గుంజుకొని పేదలకు పంచారన్నారు, వెట్టి చాకిరి విముక్తి కోసం, అంటరానితనం గురించి పోరాడారన్నారు. ఆయన పంచిన భూములలో ఈ రోజు పేదలు ఎంతోమంది పేదలు జీవిస్తున్నారన్నారు. ఆ పోరాట స్ఫూర్తితోనే ఈ రోజు భూ పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. మెదక్ జిల్లాలో స్వతంత్ర పోరాటంలో పాల్గొన నాయకుడన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆయన పేరు మీద కార్యాలయాలు ఏర్పాటు చేసి ఆయన బాటలో పేదల కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం కిషన్ ట్రస్టు పేరుతో పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉన్నత చదువులు చదివినప్పటికీ పేదలు పడుతున్న ఇబ్బందులు చూడలేక మెదక్ జిల్లాలో ఆయన పోరాటాల వైపు నడిచారన్నారు. మెదక్ జిల్లాలో ఆయన పోరాటాల ద్వారా ఎన్నో ఫలితాలు సాధించాలన్నారు. పేద ప్రజలందరి కోసం పనిచేసిన వారు ఈ రోజు కొందరివాడుగా చిత్రీకరిస్తున్నారన్నారు. కేవల్ కిషన్ పేరు మీద ప్రతి ఏడాది పొలంపల్లిలోని సమాధి వద్ద జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, బి.బస్వరాజు, కె.మల్లేషం, నాయకులు అజయ్, దుర్గ, లచ్చాగౌడ్, స్వరూప, నాగమణి, ప్రమీల, రామవ్వ, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలో గురువారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కేవల్ కిషన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్, మండల అధ్యక్షుడు, కిరణ్ ముదిరాజ్, మండల యువజన అధ్యక్షుడు, గణేష్ ముదిరాజ్, మండల యువజన ఉపాధ్యక్షుడు, కర్రెల వెంకట్, మండల యువజన ప్రధాన కార్యదర్శి, సంఘ భాధ్యులు బుడాల మాణయ్య, గోపాల్, సాగర్, ఏసు, సాయిలు, నవీన్, శ్రీను, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

భూ పోరాటంలో భూస్వాములను, జాగిర్దారులను, గడిల దొరలను ఎదిరించిన చరిత్ర కేవల్ కిషన్ దేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నరసమ్మ పేర్కొన్నారు. చేగుంట మండలం పోలంపల్లి గ్రామ శివారులో కామ్రేడ్ కేవల్ కిషన్, ఆనంద దేవిల సమాధుల వద్ద 64వ వర్ధంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో వారి సమాధుల వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంతకుముందు జెండావిష్కరణ చేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తి కోసం పశువులు బాసిన అమరజీవి కామ్రేడ్ కేవల్ కిషన్ అని, ఎంతోమంది పేదలకు అండగా నిల్చాడని, భూస్వాములను, జాగిర్దారులను, గడిల దొరలను ఎదిరించి పేదలకు భూమి పంచిపెట్టాడన్నారు. ప్రతి ఏటా డిసెంబర్ 26న ఆయన వర్ధంతి సందర్భంగా పొలంపల్లి చౌరస్తాలో జాతర, ఎడ్ల బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా, పార్టీలకు కులమతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు నిర్వహిస్తారన్నారు. మెదక్ జిల్లా మాసాయిపేట భూ పోరాటంలో పాల్గొని మిత్రుడితో కలిసి తిరిగి వస్తుండగా చేగుంట మండలం పోలంపల్లి గ్రామ శివారులో హత్యకు గురయ్యారు. అప్పటి నుంచి ఆయన వర్ధంతి వేడుకలను డిసెంబర్ 26న నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, ఏ. మల్లేశం, బాలమణి, మెదక్ జిల్లా జేఏసీ అధ్యక్షులు బండి గోపాలకృష్ణ, ముదిరాజ్ జిల్లా కోశాధికారి సీతారామ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవెలిఘనాపూర్

మెదక్ జిల్లా ఉద్యమాల వీరుడు కామ్రేడ్ కేవల్ కిషన్ తన జీవితంలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్పయోధుడని, పోరాటాలతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే మల్లేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని చౌరస్తా, జక్కన్నపేట్, శమ్నా పూర్ గ్రామాలలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ కేవల్ కిషన్ సాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుడని, మెదక్ జిల్లాలో భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి భూస్వాముల నుంచి మిగులు భూములను పేదలకు పంచిన పోరాటయోధులని కొనియాడారు. వెట్టిచాకిరి విముక్తి కోసం సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తి అని అన్నారు. జిల్లాలోని అనేక గ్రామాల్లో కామ్రేడ్ కేవల్ కిషన్ పంచిన భూములలో అనేకమంది ప్రజలు జీవనం కొనసాగిస్తూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెదక్ ఏరియా నాయకులు సిహెచ్.లచ్చ గౌడ్ వై.దుర్గ, నాగమణి, స్వరూప, దాసు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

- సిఎస్ఐ చర్చిప్రాపర్టీ మేనేజరు గెలన్ చిత్తరంజన్

నవతెలంగాణ-మెదక్



సి ఎస్ ఐ చర్చి ప్రాపర్టీ మేనేజరు గెలన్ చిత్తరంజన్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చి అభివృద్ధి కొరకు నిధులు కేటాయించడంతో పాటు జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతికి గవరర్‌కు జిష్ణుదేవ్ వర్మకు , ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ క్యాబినెట్ మంత్రు లకు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-మెదక్

మైనార్టీల అభివృద్ధికి ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు హఫీజోద్దీన్ మొల్సాబ్ అన్నారు. గురువారం ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లా మైనార్టీల కోసం ఎమ్మెల్యే రోహిత్ రావు, హనుమంతరావులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు.

పుస్తెమట్టెలను అందించిన నవీన్ గుప్త



నవతెలంగాణ-శివ్వంపేట

మరో పేదింటి పెండ్లికి తన స్వంత డబ్బులతో పుస్తెమట్టెలను అందించి, అండగా నిలిచారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త అన్నారు. శివ్వంపేటకు చెందిన పెద్దకోళ్ల అశోక్, శివలక్ష్మీ దంపతుల కుమారుడు పెద్దకోళ్ల నవీన్ వివాహానికి గురువారం పుస్తెమట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ పేదింటి వివాహాలకు తనవంతు సహకారం తప్పకుండ అందిస్తానన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా పుస్తెమట్టెలు అందించిన దాతకు దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వారాల గణేష్, వంజరి గౌరీశంకర్, ఎండీ దావుద్, కములయ్యగారి వెంకటేష్, బిజిలిపురం సత్తయ్య, చాకలి నారాయణ, ఇసారపు శ్రీనివాస్ గౌడ్, లస్కర్ అంజనేయులు, శేషని మల్లేష్, సంగని భరత్, పెద్దకోళ్ల బిక్షపతి, ఎర్ర పోచయ్య, పాల్గొన్నారు.

ఎస్సై మృతితో కొల్చారంలో విషాదఛాయలు

నవతెలంగాణ-కొల్చారం



కామారెడ్డి జిల్లా భిక్కనూర్ ఎస్సైగా పనిచేస్తున్న కొల్చారం గ్రామానికి చెందిన సాతల్లి సాయికుమార్ (33) మృతదేహం గురువారం ఎల్లారెడ్డి గూడ చెరువులో లభించడంతో కొల్చారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో యువకులతో కలుపుగోలుగా ఉండే సాయికుమార్ మృతి విషయం తెలిసిన వెంటనే గ్రామానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున భిక్కనూరుకు తరలివెళ్లారు. సాయి కుమార్ మృతిపై గ్రామస్తులు, మృతుని కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



నవతెలంగాణ-శివ్వంపేట

మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన ఇసుగారి శ్రీనివాస్, కములమ్మ దంపతుల కుమారుడు ఇసుగారి అరుణ్ కుమార్, వైష్ణవి దంపతుల వివాహం మాదారం కొలను అనంతరెడ్డి పంక్షన్ హాలులో గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, గ్రంథాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు నీలం మధు, మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ చింతల వెంకట్రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మాధవరెడ్డి, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతురి రమేష్ గౌడ్, మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ముఖ్య అతిథులుగా హాజరై నవ దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. పెళ్లి వేడుకలలో మండల నాయకులు వారాల గణేష్, వంజరి గౌరీశంకర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ దావుద్, మండల పార్టీ ప్రధానకార్యదర్శి కందికొండ అశోక్, కములయ్యగారి వెంకటేష్, మైనార్టీ సెల్ యువ నాయకులు షేక్ అలీ, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

గోమాతకు సీమంతం చేసిన ప్రసాద్

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులోని ఆర్ఎంపీ డాక్టర్ కానుకుంట ప్రసాద్ తన కుటుంబానికి చెందిన రెండు ఆవులలో ఒక గోమాతకు సీమంతం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుటుంబానికి చెందిన గోమాత (ఆవు) గర్భం దాల్చి 5 నెలలు పూర్తి అయినందున తన కుటుంబ సభ్యులతో కలిసి గోమాతకు సీమంతం కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. హిందువులు ఎంతో గొప్పగా పూజించే గోమాతకు సీమంతం నిర్వహించడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. హిందువులు గోవులను రక్షించాలని ఆవులను రక్షించుటకై ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దంతెపల్లి నవీన్, చిరంజీవి, పెద్దిగారి నగేష్, పూర్ణ రాజు, మాజీ సర్పంచి పోచయ్య కుటుంబ సభ్యులు, మహిళా ప్రముఖులు వాణి, తదితరులు పాల్గొన్నారు.



సీఎం కప్ పోటీలకు 365 మంది ఎంపిక

- డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు పోటీలు
- సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం
- మెదక్ జిల్లా కలెక్టర్ రహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



సీఎం కప్ పోటీలకు 365 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు మెదక్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 27వ తేదీ నుంచి 2వ తేదీ వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు సర్వం సిద్ధం చేశామని అని తెలిపారు. యువతి యువకుల కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, అత్య, పత్య క్రీడాకారులు గురువారం రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొనడానికి పంపించడం జరిగిందన్నారు. మాస్టర్ సైకిల్ పైన క్రీడాకారులం దరూ మహబూబ్‌నగర్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలలో జరిగే రాష్ట్ర పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఇప్పటికే ఆర్చరీ, అథ్లెటిక్స్, ఆత్యాపాత్య, బ్యాడ్మింటన్, బాస్కెట్బాల్, చెస్, సైక్లింగ్, ఫుట్బాల్, కబడ్డీ, హ్యాండ్ బాల్, కరాటే, ఖో-ఖో, కిక్ బాక్సింగ్, బాక్సింగ్, సేపక్ తక్ర, సాఫ్ట్ బాల్, యోగ, టేబుల్ టెన్నిస్ క్రీడలలో బాలబాలికలకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. అన్ని క్రీడలలో కలిపి మొత్తం 199 మంది బాలికలు 168 మంది బాలురు మొత్తం 367 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు

పీహెచ్ఎంఈ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- జిల్లా చైర్మెన్‌గా విజయెందర్ లివింగ్ స్టన్

నవతెలంగాణ-మెదక్



పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్టీయూసీ) మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం మెదక్ పట్టణంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా చైర్మెన్‌గా వై.విజయెందర్ లివింగ్ స్టన్, కో కన్వీనర్‌గా రాజిరెడ్డి, జిల్లా కోశాధికారిగా సుగుణాకర్, జిల్లా కో చైర్మెన్‌లుగా దిగంబర్, రమేష్, శ్రీనివాస్, మధుమోహన్, లిల్లీ గ్రేసీ, సునంద, శోభారాణి, మహమ్మద్ అలీ, జిల్లా కో కన్వీనర్‌లుగా కృష్ణవేణి, పల్లవి, రాజమణి, శ్రీనివా స్, రాణి, వంశీదర్ రెడ్డి, తన్వీర్ సుల్తానా, కృష్ణాగౌడ్, మహమ్మద్ షఫీ, యాదయ్య, ఈశ్వర్ గౌడ్, తులసిలను ఎన్నుకున్నట్లు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా చైర్మన్ విజయెందర్ లివింగ్ స్టన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వానికి, తమ కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా వీర్ సాహిబ్ దివాస్ వర్ధంతి

నవతెలంగాణ-కౌడిపల్లి



మండల కేంద్రం కౌడిపల్లిలో వీర్ బాల్ దివాస్, బాబా జోరా వీర్ సింగ్ బాబా ఫతేసింగ్ 319 వర్ధంతిని నిర్వహించారు. స్థానిక మండల కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి మెదక్ హైదరాబాద్ 765 డి ప్రధాన రహదారిపై తెలంగాణ మెదక్ జిల్లా సిగ్లీకర్ సిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీర్ సింగ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, వీరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని వందల ఏండ్ల క్రితం నైజాం ఇస్లాం మతంలో కలవమని ఇబ్బంది పెట్టినప్పటికి, వారు వీర మరణం పొందారు తప్ప మతంలో మాత్రం కలవలేరని హిందూ ధర్మాన్ని నమ్ముతామని వారు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ఉపాధి కోసం మెదక్ జిల్లాలో నాలుగు మూలల సిక్కులు ఉన్నారని వారికి ప్రభుత్వం మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో తమ కార్యాలయానికి స్థలం కేటాయించాలని వారు కోరారు. వీటితో పాటు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన్సింగ్ అజయ్ సింగ్, హన్ను సింగ్, సంతోశ్ సింగ్, ఆనంద్ సింగ్, పంజాబ్ సింగ్, అమీర్ సింగ్, శంకర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు తక్షణ సహాయం అందజేత

నవతెలంగాణ -కొల్చారం



ఫ్లెక్సీల తొలగింపులో భాగంగా విద్యుత్ ఘాతానికి గురైన మృతుల కుటుంబాలకు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గురువారం తక్షణ సహాయం ఒక్కొక్కరికి రూ.25 వేల ఆర్థిక సహాయం చొప్పు న ఇరు కుటుంబాలకు రూ. 50వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గంగసానీ మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోదావరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది శ్రీశైలం, బసన్న గారి నరస గౌడ్, కోళ్ల సత్యం, ఇందూరు శ్రీనివాస్, అక్కిం శ్యం, పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-మెదక్



సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా విద్యుత్ వైర్ల కింద కట్టిన ఫ్లెక్సీలను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం.పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మృతులు నవీన్, ప్రశాంత్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరారు. పూర్ణ రాజు, మాజీ సర్పంచి పోచయ్య, కుటుంబ సభ్యులు, మహిళా ప్రముఖులు వాణి, పాల్గొన్నారు.

గ్రీన్ షెడ్ నిర్మాణానికి స్థల పరిశీలన

- తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలో టోల్ ప్లాజా అల్లాపూర్ దగ్గర గల వే సైడ్ మార్కెట్ వద్ద గ్రీన్ షెడ్ నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ గురువారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వే సైడ్ మార్కెట్ నందు చిరు వ్యాపారులతో పాటు ప్రజల సౌకర్యార్థం తాజా కూరగాయలను విక్రయించడానికి, చిరు వ్యాపారస్తుల సౌకర్యార్థం గ్రీన్ షెడ్డును నిర్మిస్తామని తెలిపారు. 44వ జాతీయ రహదారిపై నిత్యం వాహనాల రాకపోకలు కొనసాగుతున్న సందర్భంలో కూరగాయలు, పండ్లు, వివిధ రకాల చిరు ఆహారపు పదారాలు, మార్కెట్ వద్ద వాహనదారులకు లభిస్తుందడంతో రోజురోజుకీ చిరు వ్యాపారులకు గిరాకీ పెరిగిపోతుందన్నారు. దీంతో చిరు వ్యాపారులు ఎండాకాలం ఎండలో, వర్షాకాలం వర్షంలో తడుస్తూ నిత్యం వ్యాపారం చేసుకునే ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, వారికి ఎండ, వానల నుంచి చిరు వ్యాపారులకు రక్షణగా ఉండుటకు గ్రీన్ షెడ్ నిర్మిస్తున్నందుకు వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిన్నా భగవాన్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధు, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పరామర్శించిన మన్సూర్

- మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డితో కలిసి పరామర్శ

నవతెలంగాణ-శివ్వంపేట



హైదరాబాద్ బంజారాహిల్స్ సీఐ విధులకు ఆటకం కలిగించారనే ఆరోపణలతో పోలీస్ కేసు నమోదైన ఘటనలో రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను మారేడుపల్లిలోని ఆయన నివాసంలో జూబ్లీహిల్స్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ మన్సూర్, శివ్వంపేట మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డితో కలిసి మాసబ్‌ట్యాంక్ పోలీస్ స్టేషన్ వెళ్లి ఎర్రోళ్లను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ నేతగా, విద్యార్థి నాయకునిగా పేరున్న ఎర్రోళ్లపై సీఎం రేవంత్ రెడ్డి అక్రమంగా కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఎమర్జెన్సీ పాలన నడుస్తోందని ఆయన దుయ్యబట్టారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మార్కెట్ కమిటీ ఔట్‌సోర్సింగ్ అటెండర్ మృతి

- ఆర్థిక సహాయం చేసిన ప్రజా సేవకులు సిబ్బంది

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మార్కెట్ కమిటీలో గత 30 ఏండ్లుగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ అటెండర్ చేగుంట పట్టణానికి చెందిన పొట్టి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. చేగుంటలోని ఆయన నివాసం వద్ద గురువారం మార్కెట్ కమిటీ సిబ్బంది, ప్రజా సేవకులు భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం మెదక్ జిల్లా వాలీబాల్ అసో సియేషన్ అధ్యక్షులు, ప్రజా సేవకుడు, అయిత పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేలు అందజేశారు.

మార్కెట్ కమిటీ సిబ్బంది ఆర్థిక సహాయం

మార్కెట్ కమిటీలో తమతో పాటు కొన్ని సంవత్సరాలు పనిచేశాడని ఆయన మరణించడం చాలా బాధాకరమని, మార్కెట్ కమిటీ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అలాగే కార్యాలయ ఇన్చార్జి సీఈఓ ఈశ్వర్ ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది, ఎర్ర యాదగిరి, పొట్టి ఎంకటి, డప్పు చంద్రయ్య, పుర్ర ఆగం, బక్క బాబు, పక్క సాయిబాబా, ఆగమయ్య, బక్క నరసింహులు, బక్క మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.



మండలానికి 108 అంబులెన్స్ మంజూరి చేయాలి

నవతెలంగాణ-నిజాంపేట



మండలంలోని 14 గ్రామ పంచాయతీలు ఉండగా ఎలాంటి ఆపదలు వచ్చిన రోగులను ఆసుపత్రులకు తరలించాలన్న, రోడ్డు ప్రమాదాలలో యాక్సిడెంట్లు జరిగినా 108 తప్పనిసరి వస్తుంది. నిజాంపేట మండలంలో సమయానికి అంబులెన్స్ వాహనం లేక మండలంలోని ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులకు, పాలకులకు గత పది ఏండ్ల నుంచి మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదు. నిజాంపేట మండలానికి మంజూరు అయ్యిందని, గత 20 రోజుల క్రితం జిల్లా అధికారులు సమాచారం ఇవ్వడం జరిగింది. కానీ నిజాంపేట మండలం తర్వాత ఏర్పడిన మండలాలకు అనగా నార్సింగి, మాసాయిపేట, మండలాలకు అంబులెన్స్ ప్రభుత్వము అందజేసింది. ఇప్పటికీ నిజాంపేట మండలానికి అందజేయలేదు. మండలానికి మంజూరి కాలేదని కొంతమంది అధికారులు అంటున్నారని సమాచారం. ఎందుకు కాలేదు? కారణాలు ఏమిటి? అధికారుల నిర్లక్ష్యమా ? అర్థం కావడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఏదిఏమైనప్పటికీ మండలానికి మాత్రం అవసరం. కాబట్టి అంబులెన్స్ మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

4
నవతెలంగాణ
సిద్దిపేట
శుక్రవారం | 27 డిసెంబర్ 2024 | www.navatelangana.com

నంగునూరులో మూతపడ్డ ఎమ్మార్సీ

-ఎమ్మార్సీ కార్యాలయానికి తాళం

నవతెలంగాణ-నంగునూరు



సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో నంగునూరు ఎమ్మార్సీ కార్యాలయం గత 16 రోజులుగా మూతపడింది. ఉద్యోగులంతా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మెబాట పట్టారు. దీంతో ఎమ్మార్సీలలో పని చేసే ఎంఐఎస్ కోఆర్డినేటర్, సీఆర్పీలు, ఆపరేటర్స్ ఎవరు కూడా విదులకు వెళ్లకుండా సమ్మెలో ఉండడంతో కార్యాలయం తెరుచుకోలేదు. దీంతో ఎమ్మార్సీలో జరిగే అన్ని రకాల పనులు స్తంభించిపోయాయి. విద్యాశాఖ సమగ్ర శిక్ష లోని ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని నంగునూరు సమగ్ర శిక్షా భాద్యులు దాసరి పెంటయ్య డిమాండ్ చేశారు. ఎమ్మార్సీలలో కొత్త పోస్టులను క్రియేట్ చేసి అందులో నియమించాలని అంతవరకు హెచ్ఆర్ పాలసీతో కూడిన పే స్కేల్ అందించాలన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని, రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా కల్పించాలన్నారు. ఉద్యోగ విరమణ ప్రయో జనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

డ్రగ్స్‌ను తరిమికొడదాం..

-సీఐ శ్రీనివాస్

నవతెలంగాణ-దుబ్బాక



యువత జీవితాలను సర్వనాశనం చేస్తున్న డ్రగ్స్, మత్తు పదార్థాలను తరిమి కొడదామని సీఐ పాలెపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను విక్రయించిన, రవాణా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీపీ అనురాధ ఆదేశాల మేరకు గురువారం దుబ్బాక పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం, బస్టాండు వద్దనున్న పాన్ షాపులు, కిరాణా దుకాణాలలో సీఐ శ్రీనివాస్ నేతృత్వంలో డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది,డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంను కలిసిన పూజల హరికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట



మెదక్ జిల్లా ఏడుపాయల వన దుర్గ దేవి ఆలయంకు వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెలిపాడ్ దగ్గర కలిసి, శాలువా కప్పి స్వాగతం పలికినట్లు కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. గురువారం ఆయన సిద్దిపేటలో మాట్లాడుతూ సీఎం వచ్చిన సందర్భంగా ఆ ప్రాంతమంతా జన సందోహంతో నిండిపోయిందని అన్నారు. ప్రజా పాలన, ప్రభుత్వ పథకాలను చూసి ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావడం సంతోషంగా ఉందన్నారు.

ఆటో అదుపు తప్పి యువకుడు మృతి

నవతెలంగాణ-వర్గల్



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోనే గౌరారం శివారులో జరిగింది. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు గ్రామానికి చెందిన ధోరణాల శ్రీకాంత్ (36) బుధవారం బయ్యారం గ్రామంలోని వారి బంధువుల ఇంటికి వెళ్లి అదే రోజు రాత్రి ఒక్కడే ఆటోలో తిరిగి ములుగు గ్రామానికి వస్తుండగా ఆటోను అజాగ్రత్తగా నడపడం వలన పాతూరు చౌరస్తా వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో ఉన్న శ్రీకాంత్ కి బలమైన గాయాలు తగిలాయి. పక్కటెముకు బలంగా దెబ్బతిన్నాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, బంధువులు శ్రీకాంత్ ని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. బలమైన గాయాలు తగలడంతో శ్రీకాంత్ చికిత్స పొందుతూ రాత్రి 2 గంటల సమయంలో మృతి చెందాడు. మృతుడి భార్య రజిత, తల్లి రుక్కమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

-మర్కుక్ విద్యుత్ ఏఈ సుధీర్

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని అంగడికిష్టాపూర్‌లో గ్రామ పరిధిలో గల 132కెవి సబ్ స్టేషన్లలో మరమత్తులు కారణంగా మండలలోని అన్ని గ్రామాలకు 3 ఫేజ్ విద్యుత్ సేవలు ఉదయం 10.00నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు నిలిపి వేయబడునని గురువారం మర్కుక్ విద్యుత్ ఏఈ సుధీర్ తెలిపారు. కావున రైతులు, వినియోగదారులందరూ గమనించి, సహకరించగలరని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని దుద్దెడకు చెందిన పలువురికి మంజూ రైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాసరి లింగారావు గురు వారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన బసవరాజు పోచవ్వ, జక్కుల లక్ష్మికి మంజూరైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో దుద్దెడ మాజీ సర్పంచ్ మహదేవ్, కాంగ్రెస్ నాయకులు నరేందర్, సురేందర్ రావు, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

మూలమలుపుపై..ముళ్లపొద

- ప్రమాదకరంగా బేగంపేట రోడ్డు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని మూలమలుపై ముళ్లపొద అడ్డుగా ఉండి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపిం చడం లేదు. బేగంపేట వెళ్లే ప్రధాన రోడ్డుపై మూలమలుపు వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. మూలమలుపు వద్ద ప్రమాదకరంగా మారిన ముళ్లపొదను సంబంధిత అధికారులు తొలగించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

-మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ : సీఎం సహా నిధి పేదలకు వరమని మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. గురువారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వేముల గట్టు గ్రామానికి చెందిన పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలందరి ఆదుకుంటామన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో ప్రజలకు ఆసుపత్రి వెళ్తే ప్రభుత్వం తగిన ఖర్చులను సీఎం సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ నరసింహారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, నక్క రాములు, శివారెడ్డి, రమేష్ గౌడ్, అస్గర్, ఆంజనేయులు, ఉపేందర్, అరుణ్, డప్పు గణేష్, శ్రావణ్, గోపాల్ పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప స్వామి రథోత్సవం

స్వాములకు స్వాగతం పలికిన మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ పట్టణంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి అంగడిపేట హనుమాన్ దేవాలయం వరకు అయ్యప్ప స్వామి పుష్ప రథోత్సవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వ హించారు. అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున రథోత్సవంలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజ మౌళి అయ్యప్ప స్వాములకు ఘనస్వాగతం పలికి, రథోత్సవం లో అయ్యప్ప స్వామి విగ్రహానికి మంగళ హారతి సమర్పించారు. కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య స్వామి, దుర్గాప్రసాద్ స్వామి, బాలేష్ స్వామి, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి, ఉపాధ్యక్షుడు దుర్గం స్వామి ,ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ యువ నాయకుడు ఎన్సీ సంతోష్, పాల్గొన్నారు.

రాముడే ఆదర్శం, రామ నామమే శాశ్వతం



నవతెలంగాణ-గజ్వేల్ : రామ నామమే శాశ్వతమని నమ్మి నిర్విరా మంగా రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘమని వారిని చూడాలని గురువారం బెంగుళూర్ నుంచి సూర్య నారాయణ రావు గజ్వేల్‌కు వచ్చారు. అనంతరం అద్దాల మందిరంలో కొలువైన సీతారాములను పూజించారు. వారికి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు భద్రాచల సీతారాముల శేష వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు.

బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులకు సీపీఐ(ఎం) సన్మానం

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



చేర్యాల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మంజూరు చేయడానికి కృషి చేసి సహకరించిన గౌరవ సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు శారగొండ జనార్దన్ రెడ్డి, కార్యదర్శి మంతూరి సత్యనారాయణలను సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ బృందం సిద్దిపేట బార్ అసోసియేషన్ కార్యాలయంలో అభినందనలు తెలిపి సన్మానిం చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా చేర్యాల ప్రాంత ప్రజలు కోర్టు ఏర్పాటు చేయాలని అనేక పార్టీలను ప్రభుత్వాలను కోరుతూ పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించినటువంటి పరిస్థితి ఉందని సీపీఐ(ఎం) అంచలంచెలుగా అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించిన ఈ నేపథ్యంలో కోర్టు మంజూరు కావడం ఈనెల 29న ప్రారంభించడానికి సిద్ధం కావడం చేర్యాల ప్రాంత ప్రజలకు ఊరట కలిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడి పోరాటాలు చేసి కోర్టును సాధించుకున్న పరిస్థితి ఉన్నదని, చేర్యాలకు కోర్టు కావడానికి ఎంతో కృషిచేసి వారి విలువైన సమయాన్ని వెచ్చించి సహకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కార్యదర్శి మంత్రి సత్యనారాయణల కు చేర్యాల ప్రాంత ప్రజలు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బండ కింది అరుణ్ కుమార్, చొప్పరి రవికుమార్, న్యాయవాది వెంకటేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం..

-టీజీయూఈఈయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి

నవతెలంగాణ-సిద్దిపేట



టీజీయూఈఈయూ రాష్ట్ర మహాసభలను విజయ వంతం చేద్దామని టీజీయూ ఈఈయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి అన్నారు. మహాసభలు వచ్చే నెలలో 4,5 తేదీలలో సిద్దిపేటలో జరుగుతున్నందున ఈ రాష్ట్ర మహాసభలను దిగ్విజయం చేయాలనీ ఏర్పాట్లను ఆయన గురువారం పరిశీలించారు. స్థానిక పవర్ హౌస్, ఇతర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగ ప్రయివేటికరణకు వ్యతిరేకంగా మన యూనియన్ పోరాటంలో ముందు వరసలో ఉన్నదన్నారు. ఉద్యోగ, కార్మిక సమస్యల పరిష్కారం కోసం దశల వారి పోరాటాలలో ముందు ఉన్న ఏకైక సంఘం మనది మాత్రమేనన్నారు. కావున భవిష్యత్తు పోరాటాలు కార్యాచరణ దిశగా ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ కోరారు. ఈ సమావేశములో ఎస్పీడీసీఎల్ అధ్యక్షులు చంద్ర రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటం మధు, జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా నాయకులు నాగేందర్, కరుణాకర్, కానుకరాజు, భాస్కర్, పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-చేర్యాల

సుదీర్ఘమైన పోరాట చరిత్ర గలిగిన ఏకైక పార్టీ సీపీఐ మాత్రమేనని ఆ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సీపీఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరిం చుకుని గురువారం మండల కేంద్రంలో అందె అశోక్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, కుడిక్యాల బాల్ మోహన్, గూడెపు సుదర్శన్ పాల్గొన్నారు.

గజ్వేల్: సీపీఐ 100 ఏండ్ల ఆవిర్భవదినోత్సవ సందర్భంగా గజ్వేల్ ఆర్ఎస్ఆర్ కాలనీ పల్లెపాహడులో గ్రామ కార్యదర్శి కొండకిండి పోచయ్య గజ్వేల్ నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి శివలింగ కృష్ణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ సీపీఐల 1925 డిసెంబర్ 26న నిర్మించి నేటికీ 100 ఏండ్లు గడుస్తున్న శుభ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ అనేకమైన పోరాటాలు చేసి తెలంగాణ రైతాంగసాయుధ పోరాటంలో 4000 మంది అమరులై 10 లక్షల ఎకరాలు పేదలకు పంచిపెట్టిన ఘనత కేవలం భారత కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. ఎప్పటికైనా పేద ప్రజల పక్షాన నిలబడి కొట్లాడేదికేవలం సీపీఐ అని పేర్కొన్నారు. కొండి రాజా రుద్రారం బిక్షపతి, నరసయ్య, కనకయ్య, బిక్షపతి, మల్లయ్య, యాదమ్మ, సాయిలు యాదయ్య పాల్గొన్నారు.

కొమురవేల్లి :ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా సీపీఐ నిరంతరం ఉద్యమాల నిర్వహిస్తుందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. కొమురవెల్లి మండల కేంద్రంలో గురువారం మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్ సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించిన నేటికి వంద ఏండ్లు పూర్తి చేసుకున్న సంద ర్భంగా సీపీఐ శత జయంతి వార్షికోత్సవాలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చి దున్నేవాడికే భూమి కావాలని పేద ప్రజలను ఏకం చేసి 10 లక్షల ఎకరాలు పేదలకు వంచి 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణం చేసిన ఘనమైన చరిత్ర సీపీఐ కే దక్కిందన్నారు. దేశ స్వతంత్ర ఉద్యమం, నిజాం రజాకార్ల వ్యతిరేక పోరాటం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం మలి, తొలిదశ పోరాటం స్థానిక సమస్యలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న ఘనత సీపీఐకి మాత్రమే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బూరుగు సత్తయ్య, సీనియర్ నాయకులు మల్లం అంజయ్య, నంగి కనకయ్య, బంగారు ప్రేమ్ కుమార్, బియ్య బాలరాజు, మల్లిగారి నర్సింహులు, నంగి సత్తయ్య, రాజిరెడ్డి, ఎల్లయ్య, రాజు, శ్రీనివాస్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు పుస్తె మట్టెలు అందజేత





నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన గుండెల్లి సత్తెమ్మ కనకయ్య కూతురు కల్యాణి వివాహానికి యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్యూరి కమలాకర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ చెట్యూరి కళ్యాణి దంపతులు పుస్తే మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ గౌడ్, మాజీ సర్పంచ్ బూర గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ నర్మెట కనకయ్య వార్డ్ సభ్యులు వెంకటేష్ యాదవ్, లింగాల సాగర్, పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని ముగ్దుంపూర్ గ్రామానికి చెందిన పాకాల భూపతి-లక్ష్మి కుమార్తె శ్రావణి పెళ్లికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి స్వంత ఖర్చులతో పుస్తె మట్టెలు బహుకరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య పేద కుటుంబ పరిస్థితి గురించి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన యాదగిరి స్వంత డబ్బులతో పుస్తె మట్టెలు చేయించి అందజేశారు. వాటిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య చేతుల మీదుగా వధువుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చెలికని యాదగిరి యాదవ్, నంగునూరు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తుపాకుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాగుల కృష్ణ, నంగునూరు మండల ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ గౌడ్ నంగునూరు జనరల్ సెక్రటరీ దేవులపల్లి చింటూ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీపును ఢీకొట్టిన డీసీఎం వ్యాన్

- మహిళ మృతి..పలువురికి గాయాలు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక శివారులో రాజీవ్ రహదారిపై గురువారం ఉదయం తవేరా జీపును డీసీఎం ఢీకొట్టడంతో మహిళ మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం మంగళగిరి గ్రామానికి చెందిన పలువురు వెల్మ సింధుజ (30), ఐట్ల లక్ష్మి, ఐట్ల సమీక్ష, దూస రమ, ఎలిగేటి మల్లేశం, నీరజ, షైని, మచ్చ నరేష్ లు కలిసి తవేరా జీపు వాహనంలో ఈనెల 24న రంగారెడ్డి జిల్లా అస్మాన్ పల్లి గ్రామంలోని పిరమిడ్ ధ్యాన కేంద్రానికి వెళ్లారు. అక్కడ ధ్యానం కార్యక్రమం ముగించుకొని 25 రాత్రి చొప్పదండికి బయలుదేరారు. ఈ క్రమంలో కొండపాక శివారులో తవేరా వాహనాన్ని గుర్తుతెలియని డీసీఎం వ్యాన్ ఓవర్ టెక్ చేసి తవేరా వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. దాంతో వాహనంలో ప్రయాణం చేస్తున్న సింధుజ, మల్లేశం, నరేష్, శివాని లకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ సింధుజ చికిత్స పొందుతూ మృతి చెందగా నరేష్‌ను మెరుగైన చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు సింధుజ భర్త సతీష్ రెడ్డి ఫిర్యాదు మేరకు కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బతుకమ్మ పేరుతో రూ. కోట్లు దోచుకున్నారు

- పతంగి కోసం వెళ్లి బాలుడు మృతి చెందడం బాధాకరం
- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తూఇమామ్



నవతెలంగాణ-సిద్దిపేట

బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఏడాది చెరువుల మరమ్మతు పేరుతో మున్సిపల్ సిద్దిపేట చైర్ పర్సన్ రూ.లక్షల దోచుకున్నారని సిద్దిపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తూఇమామ్ ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ 14వ వార్డు మచ్చవాని కుంటలో పతంగి ఎగరేస్తూ 14 ఏండ్ల బాలుడు మృతి చెందాడని, బాలుడు కుటుంబానికి సంతాపం తెలుపుతున్నట్లు తెలిపారు. సిద్దిపేటలోని పలు చెరువుల్లో గుర్రపు డెక్క నిండిపోయి ఉందని, దానిని తొలగించాల్సిన మున్సిపల్ అధికారులు, మునిసిపల్ పాలకవర్గం చోద్యం చూస్తున్నారన్నారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ కోసం సిద్దిపేటలోని చెరువులను క్లీన్ చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం రూ.30 లక్షలకు పైగా డబ్బులు కేటాయించిందని అన్నారు. నిధులను కేటాయిస్తూ వస్తున్నదని, కానీ పనులు నిర్వహించకుండా డబ్బులను మాత్రం మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, ఆమె భర్త రాజనర్సు నిధులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. చెరువులను క్లీన్ చేయకపోవడంతోనే ఓ బాలుడు పతంగి ఎగరేస్తూ చేరులో మునిగి చనిపోయాడన్నారు. బాలుడు చావుకు కారణం మున్సిపల్ చైర్ పర్సన్ అని అన్నారు. వెంటనే పోలీసులు సుమోటో కింద క్రిమినల్ కేసు నమోదు చేయాలని అన్నారు. రాజనర్సు బాలుడు కుటుంబానికి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నిధుల గురించి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, దామోదర రాజనర్సింహ, పార్టీ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. చనిపోయిన బాలుడు కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయ్యాజుద్దీన్, అనిల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సాంస్కృతిక సంబరాలను జయప్రదం చేయాలి

- ఎంఈఓ అంజయ్య



నవతెలంగాణ-దుబ్బాక

28న అక్బర్ పేట-భూంపల్లి మండల పరిధి నగరం స్టేజి వద్ద గల రామలింగేశ్వర గార్డెన్‌లో నిర్వహించనున్న "మండల స్థాయి విద్యా- సాంస్కృతిక సంబరాల"ను జయప్రదం చేయాలని మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య కోరారు. మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ సంబరాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. గురువారం ఎనగుర్తి జడ్పీహెచ్ఎస్‌లో వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని, వారిలో ఆత్మస్థైర్యం నింపడమే లక్ష్యంగా ఈ విద్యా- సాంస్కృతిక సంబరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు పెరుమాండ్ల శ్రీనివాస్, మల్లేశం, వినోద్, బాలకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మయ్య, రాజయ్య, నరేష్ ఉన్నారు.

జోరుగా పత్తి కొనుగోళ్లు

- ఇతర ప్రాంతాల నుంచి తరలివస్తున్న పత్తి
- ఇప్పటికే సుమారు 9 లక్షల క్వింటాళ్ల పత్తి కొనుగోలు



నవతెలంగాణ-గజ్వేల్

ఉమ్మడి మెదక్ జిల్లా కాకుండా మేడ్చల్, నల్లగొండ, నిజామాబాద్, భువనగిరి యాదాద్రి, జనగామ, రంగారెడ్డి తదితర జిల్లాల నుంచి ఇక్కడికి పత్తి తీసుకొచ్చి విక్రమించుకుంటున్నారు. ఇప్పటికే సుమారు 9 లక్షల క్వింటల పత్తిని కొనుగోలు చేసినట్లు అధికారుల ద్వారా తెలుస్తుంది. జిల్లా సరిహద్దులు దాటి గజ్వేల్ పట్టణానికి పత్తి భారీగా ఇతర ప్రాంతాల నుంచి తరలివస్తుంది.

జిల్లాలో...ప్రయివేటు వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున పత్తి కొనుగోలు చేస్తున్నారు. అయితే ప్రయివేటు వ్యాపారులు ధర తక్కువ చేస్తున్నారని రైతులంతా సీసీఐ వైపు మొగ్గుచూపి పత్తిని విక్రయిస్తున్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద పింజి పెద్ద పత్తికి గరిష్ట ధర రూ. 7,521 కాగా కనిష్టంగా రూ.7,124 మద్దతు ధరలు ప్రభుత్వం నిర్ణయించింది. సిద్దిపేట జిల్లాలో 24 జిన్నులను సీసీ కేంద్రాలుగా గుర్తించి కొనుగోలు వేగంగా అడుగులు వేస్తుందని రైతులంటు న్నారు. ఈ ఏడాది సీసీఐ ద్వారా ఇప్పటివరకు 7,27 లక్షల క్వింటల్లా పత్తి కొనుగోలు చేయగా ప్రయివేట్ వ్యాపారులు 1 లక్ష 69 క్వింటల పత్తిని కొనుగోలు చేశారు. ఏది ఏమైనా పత్తి రైతుకు గిట్టుబాటు ధరతో లావాదేవీలు ఎంతో కొంత వస్తున్నాయని చెపుతున్నారు.

అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు

నవతెలంగాణ-సిద్దిపేట



అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బాలచంద్రన్ చెన్నై నుంచి సిద్దిపేట జిల్లా విస్టింగ్ వచ్చిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు జిల్లా గవర్నర్ బాలచంద్రము తెలిపారు. గురువారం స్థానిక వైశ్య భవన్‌లో ఖాజీపురీర్ గ్రామానికి చెందిన నిరుపేద అమ్మాయి కుమారి అంజలి పెళ్లి నిమిత్తము స్నేహ అధ్యక్షులు సూర్యనారాయణ నిర్వహణలో మాచర్ల పెంటయ్య రాజమణి కుమారులు రాజు, శ్రీనివాస్, ఆంజనేయులు, శివకుమార్‌ల సహకారంతో పెళ్లి నిమిత్తం పుస్తే, మట్టెలు అందజేశారు. అలాగే ఝాన్సీ క్లబ్ సభ్యురాలు శోభారాణి పెళ్లి చీరె, గాజులు, సాయిగాయత్రి క్లబ్ అధ్యక్షులు ప్రసన్న, మాదవి, ఉమా, సభ్యులు సంయుక్తంగా స్టీల్ సామాగ్రి, ఇంటర్నేషనల్ ప్రసిడెంట్ బాలచంద్రన్ రూ 5వేల నగదు, జగిత్యాల జిల్లా సభ్యులు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శాస్త్రి, రాజేంద్ర ప్రసాద్ సభ్యులు 2701, మొర అంజయ్య కొత్తఆర్థిక సహకారం అందించారు. ఇంటర్ నేషనల్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా రాణి రుద్రమ అనే క్లబ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్మెన్స్ ఆత్మ రాములు, మాజి గవర్నర్లు వైకుంఠం, అంతయ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఇండ్ల పథకంలోని కఠిన నిబంధనలను తొలగించాలి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవతెలంగాణ-గజ్వేల్



ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఖాళీ స్థలం ఉన్నవారికి ఇళ్ళు కట్టుకునే విధంగా చెస్తామని చెబుతూనే ఖాళీ స్థలానికి కాగితాలు ఉండాలనే నిబంధన వలన చాలా మంది పెదలకు ఇళ్ళు నిర్మించే కునే కళ దూరమయ్యే ప్రమాదం ఉందని దానిని తొలగించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఇండ్ల తొలగింపు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనువాస్ రెడ్డికి పత్రిక ముఖ ద్వారా తీసుకుపోతున్నట్లు చెప్పారు. నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లు నిర్మించి ప్రతి ఇళ్ళుకు రూ.5 లక్షలు ఇచ్చి నిర్మించాలనే ప్రభుత్వ నిర్ణయానికి పెదలు దూరమయ్యే ప్రమాదమున్నదన్నారు. ప్రభుత్వ అధికారులు నిజమైన నిరుపెదలను గుర్తించి వారికి అందెవిధంగా చేయాలని ఇతరాత్ర నిబందనల పేరా పెదలకు ఇండ్ల నిర్మాణ ప్రక్రియకు దూరం చేయోద్దన్నారు.

నిరుపేద వధువుకి ఆర్థిక సాయం చేసిన మాజీ మంత్రి

నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని కొండంరాజుపల్లి గ్రామానికి చెందిన మ్యాక బాలవ్వ కుమార్తె పెళ్ళికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు రూ.25 వేల ఆర్థిక సాయాన్ని పంపించారు. బాలవ్వ ఇద్దరు కూతుర్లు వున్నారు. గతంలో ఆమె భర్త అనారోగ్యంతో చనిపోయాడు. వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గ్రామ పెద్దలు, మండల నాయకులతో కలిసి మాజీ మంత్రి హరీశ్ రావు తెలియజేశారు. మొదటి కుమార్తె వివాహనికి మాజీ మంత్రి ఆర్థిక సాయాన్ని గ్రామ పెద్దలకు అందజేశారు. గురువారం కుటుంబ సభ్యులకు అందించారు. కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, హరీశ్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్పంచ్ నారోజు విజయలక్ష్మి బ్రహ్మచారి, మాజీ ఎంపీటీసీ పబ్బతి ప్రియాంక రాజిరెడ్డి, నంగునూరు సోసైటి వైస్ చైర్మెన్ తగిరెడ్డి వెంకటరెడ్డి, మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు మ్యాక కనకయ్య, నాయకులు పాల్గొన్నారు.

